# 17న పట్టుబడిన వాహనాల వేలం

**● తొర్రూర్ ఎక్సైజ్ సీఐ బూస అశోక్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూలై 13:** గుడుంబా సంబంధిత కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 17న వేలం వేయనున్నట్లు తొర్రూర్ ఎక్సైజ్ సీఐ బూస అశోక్ తెలిపారు. తొర్రూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలను ఈనెల 17(శుక్రవారం) ఉదయం 8 గంటలకు వేలం వేస్తామని తెలిపారు. వరంగల్ డిప్యూటీ కమిషనర్ దత్తు రాజు గౌడ్ ఆదేశానుసారం జిల్లా సూపరింటెండెంట్ పి. కరమ్ చంద్ సమక్షంలో వేలం వేస్తామని సీఐ బి.అశోక్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో జరిగే ఈ బహిరంగ వేలంలో ఆసక్తి కలవారు ముందస్తుగా 50 శాతం డిపాజిట్ చెల్లించి అర్హత కలిగిన గుర్తింపు పత్రాలతో వేలంలో పాల్గొనవచ్చునని వెల్లడించారు.

# 2026... గోశిక కుటుంబానికి విజయాల సంవత్సరం


**- ప్రజా సేవకు లభించిన ద్విగుణీకృత గౌరవం**



**తొలి అక్షరం/చౌటుప్పల్:జులై 13:** చౌటుప్పల్ పట్టణ ప్రజా జీవితంలో 2026 సంవత్సరం గోశిక కుటుంబానికి చిరస్మరణీయమైన విజయాల సంవత్సరంగా నిలిచింది. ప్రజల విశ్వాసం, ఆశీర్వాదంతో చౌటుప్పల్ పురపాలక వైస్ చైర్మన్‌గా గోశిక వినయ్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజా సేవలో ముందంజలో కొనసాగుతున్నారు. అదే సంవత్సరంలో ఆయన సోదరుడు గోశిక శ్రీకాంత్ పద్మశాలి సహకార సంఘ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘన విజయం సాధించి ఉపాధ్యక్ష పదవిని అధిష్ఠించడం గోశిక కుటుంబానికి మరో గర్వకారణంగా నిలిచింది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధులు వేర్వేరు బాధ్యతల్లో ప్రజల విశ్వాసాన్ని చూరగొని సేవ చేసే అవకాశం పొందడం చౌటుప్పల్ ప్రాంతానికి ప్రత్యేకతగా నిలిచింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సేవాభావమే లక్ష్యంగా గోశిక వినయ్, గోశిక శ్రీకాంత్‌లు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ విజయాలు వ్యక్తిగత గెలుపులు మాత్రమే కాకుండా, ప్రజలు సేవను గుర్తించి ఇచ్చిన గౌరవానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నూతన జిల్లా గవర్నర్‌కు లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ ఘన స్వాగతం

**- విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ**




**తొలి అక్షరం/చౌటుప్పల్:జులై 13:** అంతర్జాతీయ లయన్స్ క్లబ్ సమావేశంలో నల్లగొండ జిల్లా గవర్నర్‌గా ఎంపికై, హాంకాంగ్‌లో ప్రమాణ స్వీకారం చేసి స్వదేశానికి తిరిగి వచ్చిన కె.వి. ప్రసాద్ గారికి లయన్స్ క్లబ్ చౌటుప్పల్ సేవ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంకిరెడ్డిగూడెంలోని ప్రభుత్వ మైనార్టీ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా గవర్నర్ కె.వి. ప్రసాద్ చేతుల మీదుగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యలో రాణించాలని, సమాజ సేవతో పాటు విద్యా సేవకు కూడా లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు తీగల మోహన్ రావు, బాచుపల్లి రవీందర్ రావు, దాచేపల్లి ప్రకాష్, ఉప్పు ఆంజనేయులు, అతహర్ పాషా, దాచేపల్లి రాజు, బత్తిని రఘు, గోశిక కరుణాకర్, కామిశెట్టి భాస్కర్, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కొసనం రామ్ రెడ్డి, కామిశెట్టి చంద్రశేఖర్, దాచేపల్లి శ్రీను, తిరందాసు జగన్నాథ్, సిలివేరో మంగయ్య, చింతల ప్రభాకర్ రెడ్డి, వేముల నరసింహ, సరోజ సత్యనారాయణ, పోలోజు శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# పక్షవాత బాధితులకు వరంగా ఇఎల్‌వి భాస్కర్.. మరో గొప్ప సేవకు శ్రీకారం

**- ఇఎల్‌వి భాస్కర్.ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం**



**తొలి అక్షరం/చౌటుప్పల్:జులై 13:** సేవే పరమావధిగా సమాజానికి అండగా నిలుస్తున్న ఇ ఎల్ వి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇ ఎల్ వి భాస్కర్ మరో ఆదర్శనీయ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటికే విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాలతో వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఆయన, ఇప్పుడు పక్షవాత (స్ట్రోక్) బాధితుల కోసం ఉచిత వాహన సేవను ప్రారంభించి తన సేవా దృక్పథాన్ని మరోసారి చాటిచెప్పారు. ప్రతి నెల 1వ తేదీన పక్షవాత బాధితులను ప్రత్యేక వాహనంలో బెంగళూరులోని ప్రముఖ చికిత్స కేంద్రానికి ఉచితంగా తీసుకెళ్లి, చికిత్స అనంతరం తిరిగి స్వగ్రామాలకు చేర్చే ఏర్పాట్లు చేసినట్లు ఫౌండేషన్ ప్రకటించింది. ఈ సేవతో ఆర్థికంగా వెనుకబడిన ఎన్నో కుటుంబాలకు భారీ ఊరట కలగనుంది. "సేవలోనే సంతృప్తి ఉంది.. అవసరంలో ఉన్న వారికి అండగా నిలవడమే మా లక్ష్యం" అనే భావనతో ఇ ఎల్ వి భాస్కర్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. సమాజంలోని నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నిరంతరం అండగా నిలుస్తూ ఆయన సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తున్నారు. ఈ ఉచిత వాహన సేవను వినియోగించుకోవాలనుకునే పక్షవాత బాధితులు ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు 99635 73304, 95508 43338 నంబర్లను సంప్రదించాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు. "మానవ సేవే మాధవ సేవ" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ ఇ ఎల్ వి భాస్కర్ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు కొనియాడుతున్నారు.

# రైతు రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూలై 13:** రైతు రాజ్యాన్ని తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి తెలిపారు. రైతు భరోసా కింద చివరి విడత రూ.1900 కోట్లు ప్రభుత్వం విడుదల చేయడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీంద్రా చారి మాట్లాడుతూ.... రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా నిలిచే రైతాంగానికి పెట్టుబడి సాయం అందిస్తూ, వ్యవసాయాన్ని పండగ చేయడమే సీఎం సీఎం రేవంత్ రెడ్డి ఆశయమని ప్రకటించారు. రైతు భరోసా పథకం కింద చివరి విడతగా రూ.1,900 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని నిరూపించుకుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వ్యవసాయం, అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం,వ్యవసాయ అభివృద్ధినే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్,కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, సర్పంచ్ లు వెంకట్ రెడ్డి,బానోత్ శీను నాయక్, భానోత్ సాగర్, సావిత్రి శ్రీనివాస్, నాయకులు జీనుగా సురేందర్ రెడ్డి,బి.వెంకన్న యాదవ్, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, జక్కా మహబూబ్ రెడ్డి,గుండాల నరసయ్య, వెంకటా చారి, అచ్చిరెడ్డి, జాటోత్ రవి నాయక్, మిత్తింటి హరీష్,సురేందర్ రాజు,గూడెల్లి రామచంద్ర య్య, భూసాని రాము, భాస్కర్ రెడ్డి, బాలకృష్ణ, సురేందర్, దికొండ మధు,పంజా కల్పన, వెలుగు మహేశ్వరి, భరత్, బుచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యానికి నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి

**చౌటుప్పల్ పురపాలక చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్**





**తొలి అక్షరం/చౌటుప్పల్,జూలై 13:** చౌటుప్పల్ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు స్వయంగా ఆల్బెండజోల్ నులి పురుగుల నివారణ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ, "పిల్లల ఆరోగ్యమే దేశానికి శ్రీరామరక్ష. నులి పురుగులు పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపానికి కారణమై వారి శారీరక, మానసిక ఎదుగుదలను దెబ్బతీస్తాయి. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఆల్బెండజోల్ మాత్రలు పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయి. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ మాత్రలు తప్పనిసరిగా వేయించాలి" అని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ, భోజనానికి ముందు, భోజనం అనంతరం, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్లు పాటిస్తే 90 శాతం వరకు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. డాక్టర్ సుమన్ కళ్యాణ్, స్థానిక ఆరోగ్య సిబ్బంది, ప్రముఖ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, వార్డ్ కౌన్సిలర్ పాక చిరంజీవి, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ భవాని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అవసరమైతే దీనిని మరింత పత్రికా శైలిలో, హైలెట్ కోట్స్‌తో కూడా సిద్ధం చేస్తాను.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**- మండలంలోని అన్ని అంగన్వాడి స్కూల్స్‌లో టాబ్లెట్ల పంపిణీ**





**తొలి అక్షరం/ నెక్కొండ జూలై 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలోని గొల్లపల్లి, రెడ్లవాడ సర్పంచ్ ల ఆధ్వర్యంలో చంద్రుగొండ క్రాంతి హై స్కూల్లో, ప్రైమరీ స్కూల్స్, హై స్కూల్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రైవేట్ స్కూల్ జూనియర్ కళాశాలలో చదువుచున్న1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగిందని, నెక్కొండ మండలప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రహేలా తన్వీర్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు సుమారు 7121 గాను6720 మంది పిల్లలకుఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగిందని, డాక్టర్ రహేలా తన్వీర్ తెలిపారు. ఈరోజు స్కూల్ కు రాని పిల్లలకు(మాప్ అప్ డే)20 వ తారీకు నఆల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందనిడాక్టర్ తెలిపారు. మండల వ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ తో స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. అదే విధంగా నెక్కొండ మండల పరిధి లోని గ్రామపంచాయతీలలో స్థానిక సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలల ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ మరియు ,పల్లె డాక్టర్లు,పబ్లిక్ హెల్త్ నర్స్,హెల్త్ సూపర్వైజర్,హెల్త్ అసిస్టెంట్,అన్ని సబ్ సెంటర్ల ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ చెరువు ముందు తండాలో కొత్త ట్రాన్స్ఫార్మర్ను ప్రారంభించిన చెరువు ముందు తండా గ్రామ పంచాయితీ సర్పంచ్ కునుసోత్ మంగమ్మ- శ్రీనివాస్

**తొలి అక్షరం/నెక్కొండ జూలై 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందరి తండ గ్రామ పంచాయతీ పరిధి కునుసోతు తండాలో సింగిల్ ఫేస్ కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించిన కునుసోతు మంగమ్మ- శ్రీను నాయక్, నెక్కొండ మండలం చెరువు ముందరి తండ గ్రామపంచాయతీ పరిధిలో కునుసోతు తండాలో సింగిల్ ఫేస్ కొత్త ట్రాన్స్ఫర్ ను ప్రారంభించిన చెరువు ముందరి తండా గ్రామ సర్పంచ్ కునుసోత్తు మంగమ్మ శ్రీను,నెక్కొండ ఏఈ చిరంజీవి, లైన్మెన్ శివ ప్రసాద్, కాంట్రాక్ట్ సూపర్వైజర్ వినోద్, వార్డ్ నెంబర్ పాలిత్య శంకర్ తండావాసులు కునుసోతు సుధాకర్, బాబా, మోహన్, పాలిత్య బాలు, కునుశోతు రంగి ,శారద ,మంజుల తదితరులు ఉన్నారు.



